

# మనం
## నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం । 27 । జూన్ । 2023 । పేజీలు : 5


## ప్రజల సమస్యలు పరిష్కరించడానికే గ్రీవ్స్‌డే : ఎస్పీ



**సూర్యాపేట, 26(మనం ప్రతినిధి):** ప్రజల సమస్యలు పరిష్కరించడాని గ్రీవ్స్‌డే ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ అన్నారు. శుక్రవారం నిర్వహించిన కార్యక్రమానికి 10 ఫిర్యాదులు రాగా ప్రతి ఫిర్యాదు దారునితో ఎస్పీ మాట్లాడి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఫిర్యాదు దారుల సమస్యలపై వేగంగా స్పందించాలని వారికి భరోసా కల్పించారు. ఎవ్వరూ కూడా చట్టవుల్లంఘున చర్యలకు పాల్పడవద్దని తెలిపారు.

## మాదక ద్రవ్యాలు లేని తెలంగాణాను నిర్మిద్దాం



### –అడిషనల్ కలెక్టర్ కుష్బూ గుప్తా

**నల్గొండ, జూన్ 26 (మనం న్యూస్) :** మహిళా ,శిశు దివ్యాంగుల మరియు వయో వృద్దుల శాఖ ఆద్వర్యం లో నల్గొండ పట్టణం లోని నాగార్జున కళాశాలలో ,మిషన్ పరివర్తన ,నాషా ముక్త భారత్ అభియాన్ ద్వారా జూన్ 26 నాడు అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేఖ దినోత్సవం సందర్భముగా, ర్యాలీని, గోడ ప్రతులు మరియు కరపత్రములు మరియు సంతకముల సేకరణ, ఎన్.జి కళాశాల చౌరస్తాలో మానవహారం నిర్వహించి మొదలగు కార్యక్రమములను అడిషనల్ కలెక్టర్, శ్రీమతి కుష్బూ గుప్తా గారు ప్రారంభిస్తు మాట్లాడడము జరిగింది. మత్తు పదార్దాలు వినియోగం 1985 మాదక ద్రవ్యాల చట్టం ప్రకారం ,అక్రమ రవాణా చేస్తే 20 సం 'లు జైలు శిక్ష ,మరియు 2 లక్షల రూపాయలు జరివానా విదించడం జరుగుతుందని ,మత్తు, గంజాయి మరియు మత్తు ఇంజెక్షన్లు కు యువత బానిస కాకూడదని వాటి వల్ల దుష్పలితాలు వుంటాయని వారిలో రోగ నిరోదక శక్తి క్షీణించడం జరిగుతుంది . ప్రజల్లో అవగాహన కార్యక్రమాల ద్వారా విద్యార్థిని , విద్యార్డులు అవగాహన కల్గినప్పుడే , చైతన్యవంతమైన సమాజాన్ని నిర్మించగలమని ఆమె అన్నారు. మత్తు, అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా కు వ్యతిరేకంగా చట్టాలను పూర్తి స్థాయిలో అమలు జరిపినట్లయితే ప్రజల్లో అవగాహన చట్టం పట్ల నిబద్ధతను కలిగి వుండాలని అన్నారు. వి కృష్ణవేణి గారు జిల్లా సంక్షేమ అధికారి మాట్లాడుతూ ప్రపంచములో ,ఎక్కువ యువకులు కల్గిన దేశం మనది , మన దేశం లో సుమారు 14 కోట్ల వరకు ఆదాయం ,గంజాయి , మత్తు ఇంజెక్షన్లు ద్వారా సమకూరుతుందని దీనిని అరికట్టలంటే , యువతి , యువకులు వాటి పట్ల మౌనాన్ని వీడండి ,తెలుసుకోవడం , మాట్లాడడం ద్వారా అవగాహన కల్పించాలని ,ఎవరైనా వీటి బారిన పడిన వారి కోసం డి – అడిక్షన్ సెంటర్ ని ప్రభుత్వ ఆద్వర్యం లో , నిర్వహించడం జరుగుతుందని మన జిల్లాలో న్యూ హోప్ స్వచ్చంద సంస్థ చిట్యాల లో , ఉచిత డి – అడిక్షన్ సెంటర్ ని ప్రభుత్వం ఆద్వర్యం లో నిర్వహించడం జరుగుతుందని వాటి సేవలను వినియోగించుకోవాలని ఆమె అన్నారు.ఈ కార్యక్రమములో శ్రీ చాణక్య అసిస్టెంటు సూపరింటెండెంట్ ఎక్సైజ్ –నల్గొండ , శ్రీ నిహారికా ,మెడికల్ ఆఫీసర్, పట్టణ సి ఐ నాగ దుర్గా ప్రసాద్ ,సి ఐ శ్రీనివాస్ ,ఎస్ ఐ రాజశేఖర్ రెడ్డి , సి డి పి ఓ నిర్మలా , మహిళా శిశు వికలాంగుల వయో వృద్దుల శాఖ , ఫీల్ రెస్పాన్స్ ఆఫీసర్ , మునగాల నాగి రెడ్డి , శ్రీహరి గ ,వెంకట్ రెడ్డి ,నాగార్జున కాలేజీ వైస్ ప్రిన్సిపల్ మునీర్ , పి డి మల్లేశ్ యాదవ్ , ఎన్ సి సి ,ఎన్ ఎస్ ఎస్ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

## సత్వర సమస్యల పరిష్కారానికే ప్రజావాణిః కలెక్టర్



**సూర్యాపేట, 26(మనం ప్రతినిధి):** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇంఛార్జి కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ అన్నారు. సోమవారం కలెక్టర్ ఆవరణలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తులను ఇంఛార్జి కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ స్వీకరించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన ప్రతి దరఖాస్తుపై సంబంధిత శాఖల అధికారులు సత్వరం చర్యలు తీసుకోవాలన్నారు. దరఖాస్తులతో ఆర్జీదారులు విన్నవించే సమస్యలను గురించి అధికారులు తెలుసుకుంటు తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా

### ప్రజావాణిలో 62 దరఖాస్తులు

సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 62 దరఖాస్తులను స్వీకరించగా అందులో తహసిల్దార్ 22, ఆర్డీవో సూర్యాపేట 07, డీఆర్డీఓ 4 ఫిర్యాదురాలు మిగిలిన శాఖలన్నింటికి కలిసి 29 ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో జడ్పీ సీఈవో సురేష్‌కుమార్, ఇంఛార్జి డీఆర్ఓ రాజేంద్రకుమార్, కోదాడ ఆర్డీవో కిశోర్‌కుమార్, ఏవో శ్రీదేవి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

### – డీసీపీ రాజేష్ చంద్ర




**భువనగిరి, జూన్ 26 (మనం న్యూస్):** యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని యాదాద్రి భువనగిరి జిల్లా డిప్యూటీ పోలీసు కమిషనర్ రాజేశ్ చంద్ర అన్నారు. సోమవారం నాడు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులకు మాదక ద్రవ్య రహిత తెలంగాణ నిర్మాణానికి మిషన్ పరివర్తన అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీసు మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాల వినియోగానికి దూరంగా వుండాలని, మాదక ద్రవ్యాల వలన జీవితాలు అంధకారమవుతాయని, వాటి దుష్ప్రభావాల వలన పట్ట కేంద్రాల నుండి గ్రామీణ కేంద్రాల వరకు మాదక ద్రవ్యాల వినియోగం, వ్యసనాల పట్ల నేటి సమాజం, జరుగుతున్న సంఘటనల గురించి తెలియచేస్తూ విద్యార్థులకు అవగాహన కలిగించారు. మాదక ద్రవ్యాలు వినియోగించినా, విక్రయించినా శిక్షార్హమని అన్నారు. జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్ కుమార్ మాట్లాడుతూ గంజాయి వంటి మత్తు పదార్థాలను పండించడం, వాటిని అక్రమంగా రవాణ చేయడం తప్పని తెలుపుతూ మత్తు పదార్థాలకు బానిసలైన వారు దొంగతనాలు, అత్యాచారాలు, హత్యలు చేయడానికి కూడా ఆస్కారం వుందని, అంతే కాకుండా చదువుల్లో వెనుకబడడం, కుటుంబంలో కలహాలు, సమాజంలో వీరికి, వీరి కుటుంబానికి గౌరవం లేకుండా పోవడం జరుగుతుందని, ఎవరు కూడా ఇలాంటి వ్యసనాల జోలికి పోవద్దని అన్నారు. జిల్లా ఇన్చార్జీ మహిళా శిశు సంక్షేమ అధికారి జి.అన్నపూర్ణ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాలకు వ్యతిరేకంగా ప్రతి సంవత్సరం జూన్ 26 న అంతర్జాతీయ దినోత్సవంగా నిర్వహించడం జరుగుతున్నదని, మాదక ద్రవ్యాల దుర్వినియోగం లేని అంతర్జాతీయ సమాజాన్ని సాధించాలనే లక్ష్యంతో అందరి సహకారం బలోపేతం చేయాలనే సంకల్పానికి ఐక్యరాజ్య సమితి ఈరోజున పాటిస్తున్నదని తెలియచేస్తూ మాదక ద్రవ్యాల నిరోధంపై ప్రతిజ్ఞ చేయించి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.పి. నరాల నిర్మల, జడ్.పి.టి.సి. బీరు మల్లయ్య మాట్లాడుతూ యువత మత్తు పదార్థాల బారినపడకుండా ముందుకెళ్లాలని సూచించారు.జిల్లా ఉప వైద్య అధికారి డాక్టర్ యశోద మాట్లాడుతూ మాదక ద్రవ్యాల బారినపడిన వారికి జిల్లా ఆసుపత్రిలో కౌన్సిలింగ్ ఇస్తూ వారి ప్రవర్తనలో మార్పు రావడానికి ఎల్లవేళలా అందుబాటులో వుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి రమణి, కళాశాల ప్రిన్సిపల్ పాపిరెడ్డి, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ సూపరింటెండెంట్ శశికళ, సీనియర్ అసిస్టెంట్ సోమేశ్, నరేశ్, పోషణ అభియాన్ సిబ్బంది, పాల్గొన్నారు.

## మంత్రి కేటీఆర్ ను కలిసిన రేపాక ప్రదీప్ రెడ్డి

**వలిగొండ, జూన్ 26 (మనం న్యూస్):** హైదరాబాద్ ఉప్పల్ లో స్కైవాక్, శిల్పకళావేదిక, మల్టీప్లెక్స్ హాల్ ను రాష్ట్ర ఐటిశాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు సోమవారం రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇందుర్ విద్యాసంస్థల చైర్మన్ రేపాక ప్రదీప్ రెడ్డి మంత్రి కేటీఆర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయన వెంట రెడ్లరేపాక మాజీ సర్పంచ్ మాద లావణ్య శంకర్ గౌడ్ తదితరులు ఉన్నారు.



# ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డినీ భర్తరఫ్ చేయాలి

## .....కౌశిక్ రెడ్డిపై కేసు నమోదు చేయాలని ముదిరాజ్ కులస్థులు ఫిర్యాదు

**చింతపల్లి జూన్ 26(మనం న్యూస్):** ముదిరాజ్ కులానికి చెందిన రిపోర్టపై ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి అనుచరులు దాడికీపాల్పిడిన ఘటనను ఖండిస్తూ చింతపల్లి మండలంలోని ముదిరాజ్ కులస్థులు సోమవారం కౌశిక్ రెడ్డిపై కేసు నమోదు చేయాలని కోరుతూ చింతపల్లి ఎస్సైకీ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ యువజన విభాగ పు అధ్యక్షుడు మొక్తాల శే ఖర్తో పాటు ముదిరాజ్ కులస్థులు చింతపల్లి మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించికౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం రిపోర్టర్ చిత్రకరిస్తుండగా కౌశిక్ రెడ్డిఅనుచరులు ఇలాంటి దాడికీ పాల్పడటం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెలితీస్తుంటే ధౌర్జన్యంతో పాల్పడిన కౌశిక్ రెడ్డి ముదిరాజ్ కులస్థులకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తమ్మడగోనిశంక ర్, కొప్పెర సైదులు, కాటమోని శ్రీశైలం, వనం రమేష్, రెడ్డగోని పెద్దయ్య, అయితమోని ధనరాజ్, అర్జున్, వెంకటయ్య, పరమేష్, మల్లయ్య, పాపారావు, మాస్ వెంకటేష్ పాల్గొన్నారు.




# మాల్-మర్రిగూడ బీటీ రహదారి నిర్మాణ పనులు పూర్తి చేయాలి: పాండురంగారావు

## .....త్వరలో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు

**చింతపల్లి జూన్ 26(మనం న్యూస్):** మాల్-మర్రిగూడ రహదారి నిర్మాణ పనులు త్వరితగతిన చేపట్టి సమస్య పరిష్కారించాలని ప్రజా నాట్య మండలి జిల్లా అధ్యక్షుడు చల్లం పాండురంగారావు డిమండ్ చేశారు. నల్గొండ జిల్లా చింతపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సోమవారం మాట్లాడారు. రహదారిపై కంకర పోసి పనులు చేపట్టకుండా ఆ సంపూర్తిగా వదిలేయడం ద్వారా ఎంతో మంది వాహనదారులు రహదారి గుండా వెళ్తూ.... ప్రాణాలతో పాటు తీవ్ర గాయాలపాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిధులు మంజూరైనప్పటికీ గుత్తేదారుకంకర రహదారి నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేసి వాహనదారుల సమస్యలు పరిష్కారించాలన్నారు.ఈ విషయంపై జిల్లా కలెక్టర్ దృష్టికీ తీసుకెళ్లేందుకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. పార్టీలకతీకంగా అందరూ సహకరిస్తే రోడ్డుపనులు పూర్తి చేయుటకు సానుకులంగా ప్రకటన వస్తోందన్నారు.



# ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

**తిరుమలగిరి, జూన్26(మనం న్యూస్):** దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రంలోని పాత గ్రామంలో తహసిల్దార్ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా తిరుమలగిరి మండలశాఖ అధ్యక్ష, కార్యదర్శులు జి. సుదర్శన్రావు, బనువరి నర్సయ్య మాట్లాడుతూ పెన్షనర్లకు హెల్త్కార్డులు అన్ని కార్పోరేట్ హాస్పటల్లలో అమలు పర్చాలని పెన్షన్ కమ్యూటేషన్ కాల పరిమితి 15 సంవత్సరాల నుండి 12సం.లకు తగ్గించాలని రెండవ పిఆర్సీ నియమించి మధ్యంతర భృతి విడుదల చేయాలని పెండింగ్లో ఉన్న రెండు డీఏలను చెల్లించాలని ప్రతి నెల మొదటి తేదిన పెన్షన్లు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆనంతరం తహసిల్దార్ రమాణారెడ్డికి వినతిప్రతం అందజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి మందడి పద్మారెడ్డి, మండల అసోసియేట్ అధ్యక్షులు మద్దూరి రాములు, కోశాధికారి పందిరి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు వంగాల నర్సయ్య, సారంగుల నర్సయ్య, ఎండి రహ్మాన్అలీ, కె. దామోదరాచారి, ఎస్ సత్తిరెడ్డి, రాంరెడ్డి, మల్లయ్య, అమృతారెడ్డి, సారంగపాణి పాల్గొన్నారు



# ముదిరాజ్లను దూషించిన పాడి కౌశిక్రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

**జాజిరెడ్డిగూడెం, జూన్26(మనం న్యూస్):** ముదిరాజ్లను అసభ్య పదజాలంతో దూషించిన పాడి కౌశిక్రెడ్డిపై చర్యలు తీసుకోవాలని ముదిరాజ్ సంక్షేమ సమితి నాయకులు సినేటి శ్రీనివాస్ అన్నారు. సోమవారం శాలిగౌరారం మండల కేంద్రంలో ముదిరాజ్ నాయకులు ఎమ్మెల్సీ కౌశిక్రెడ్డి దిష్టిబొమ్మ దగ్దం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ బద్ద పదవులలో కొనసాగుతు సభ్య సమాజం తలదించుకునేల అసభ్య పదజాలంతో దూషించిన కైశిక్రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ముదిరాజ్లను బీసీ డీ నుండి బీసీ ఏలోకి మార్చాలని కోరారు. ఈకార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు నాగరాజు, యాదగిరి, నరేష్, నరేష్, వెంకన్న, గణేష్, రాకేష్, రాజశేఖర్, బాస్కర్, రామకృష్ణ, మహేష్, శివకుమార్, శివ, రాజు, నాగరాజు, రాజు, పవన్, నాగరాజు, మదు, రామృష్ణ, సురేష్,నరేష్, సత్యం, సాయిరాం, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులతో పఠనం




**తిరుమలగిరి, జూన్26(మనం న్యూస్):** మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పఠనోత్సవాల్లో భాగంగా పాఠ్యాంశాలను సోమవారం చదివించారు. ఈకార్యక్రమంలో మండల విద్యాధికారి ఐ. శాంతయ్య, ప్రధానోపాధ్యాయులు కె. అశోక్రెడ్డి,ఉపాధ్యాయులు దుర్గాప్రసాద్, పుల్లయ్య, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా గంగమ్మ తల్లి జాతర



**నడిగూడెం, జూన్26(మనం న్యూస్):** మండల కేంద్రంలో సోమవారం గంగమ్మ తల్లి జాతర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గంగమ్మ తల్లి జాతరకు మందగంపలతో, బోనం కుండలతో గజ్జల లాగులతో భేరి చప్పుడులతో యాదవ సాంప్రదాయ ప్రకారం ఊరేగింపుగా గుడి వద్దకు వెళ్లి మొక్కలు చెల్లించుకొని యాదవ భక్తులు జాతరను ఘనంగా నిర్వహించారు.

## విజయవంతంగా ఎఫ్.ఎల్.సి

**సూర్యాపేట, 26(మనం ప్రతినిధి):** జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల సమక్షంలో నిర్దేశించిన సమయానికి ఎఫ్ఎల్సి విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఇంచార్జి కలెక్టర్, డిప్యూటి జిల్లా ఎన్నికల అధికారి పాటిల్ హేమంత్కేశవ్ అన్నారు. జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో భాగంగా ఈసీఐఎల్ ద్వారా జిల్లాకు వచ్చిన యంత్రాలను పటిష్ఠంగా ఎఫ్ఎల్సి పూర్తి చేయడం జరిగిందని జూన్ 12 నుంచి 25వరకు జరిగిన ఓటింగ్ యంతారల ఎఫ్ఎల్సీ నిర్వహణ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల సమక్షంలో నిర్వహించడం జరిగిందని బ్యాలెట్ యూనిట్లు 2514 కంట్రోల్ యూనిట్లు 1948 వివి ప్యాడ్స్ 1915 జిల్లాకు రావడం జరిగిందని ఈనెల 12 నుంచి 25వరకు బ్యాలెట్ యూనిట్లు 2465, కంట్రోల్ యూనిట్లు 1941 వీవీ ప్యాడ్లు 1893 ఎఫ్ఎలసి చేశామని పరిశీలనలో భాగంగా బ్యాటెట్ యూనిట్లు 49 కంట్రోల్ యూనిట్లు 7, వివి ప్యాడ్స్ 22లను డిపాల్ట్గా గుర్తించడం జరిగిందన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**మోత్కూర్, జూన్ 26(మనం న్యూస్) :** మోత్కూర్ ఉన్నత పాఠశాలలో 1992-93లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం స్థానిక ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించు కున్నారు ఈ సందర్భంగా అలనాటి జ్ఞాపకాలను తలుచు కుంటూ ఒకరినొకరు పలకరించుకున్నారు వివిధ వృత్తిలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తమ గత స్మృతులను నెమరువేసు కున్నారు అనంతరం చదువు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా ఘనంగా సన్మానించుకున్నారు ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు కల్వల ప్రకాష్ రాయుడు కొండల్ రెడ్డి, అక్కులు, మన్నే అంజయ్య సత్తయ్య వెంకటరెడ్డి సత్తిరెడ్డి బ్రాహ్మచారి, పూర్వ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ ఏకకాలంలో ఇవ్వాలి





**హుజూర్‌నగర్/పాలకీడు,జూన్25,మనంన్యూస్‌:** రైతులకు తక్షణమే లక్ష రూపాయల రుణమాఫీ ఏకకాలంలో ఇవ్వాలని, రైతురుణ మాఫీకి వెంటనే నిధులను విడుదల చేయాలని, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం పిలుపుమేరకు రైతుసంఘం ఆధ్వర్యంలో సోమవారం ఆర్డివో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాని ఆర్డివోకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా రైతుసంఘం అధ్యక్షులు కంబాల శ్రీనివాస్ మాట్లాడుతూ.... రాష్ట్రంలో ధరణి ఆఫషన్‌లో ఉన్న తప్పులను సరిదిద్దాలని పొడురైతులకు పట్టాలు ఇవ్వాలని, ఖరీఫ్ సిజన్‌లో రైతులకు పంటల సాగుపై అవగాహణ కార్యక్రమాలు చేపట్టి సబ్సిడీపై ఎరువులు విత్తనాలు అందజేయాలన్నారు. పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. నకిలి విత్తనాలు అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఏకకాలంలో లక్ష రుణమాపీ చేయాలని కోరుతూ నేడు సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో చేపటనున్న నిరసన కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్‌సభ్యులు యల్లావుల రాములు, కొప్పోజు సూర్యనా రాయణ, ధనుంజయ నాయుడు, గుండు వెంకటే శ్వర్లు, పోకల వెంకటేశ్వర్లు, దేవంర మల్లిశ్వరి, యల్లావుల రమేష్, మామిడి నర్సయ్య, జడ శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

**పాలకీడులో....** ఏకకాలంలో రూ. లక్ష రూపాయల రుణమాఫీ చేయాలని కోరుతూ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు పోతూరి శ్రీనివాస్‌రావు, అనంతప్రకాష్, మల్లేష్, మల్లారెడ్డి, వీరభద్రం, ధనమూర్తి, కాశయ్య, యల్లయ్య, మల్లయ్య, రైతులు పాల్గొన్నారు.

# తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధులుగా అలీ, శ్రీనివాస్ నియామకం

**హుజూర్‌నగర్,జూన్26,మనంన్యూస్‌:** తెలుగుదేశం పార్టీ అనుబంధ తెలుగు యువత రాష్ట్ర కమిటీలో హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన టీడీపీ నాయకులు షేక్.అలీ, గార్లపాటి శ్రీనివాస్‌లను తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధులుగా నియమిస్తూ సోమవారం టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ఆదేశాల మేరకు తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు డా.పొగాకు జయరాంచందర్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధులుగా నియమితులైన ఎస్‌కే. అలీ, గార్లపాటి శ్రీనివాస్‌లు మాట్లాడుతూ... వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో టీడీపీ అధికారంలో రావడమే లక్ష్యంగా పనిచేస్తామని నియోజక వర్గంలో టీడీపీని బలోపేతం చేస్తామన్నారు. తమ నియామకానికి సహకరించి టీడీపీ రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.





# ఎల్‌హెచ్‌పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**హుజూర్‌నగర్,జూన్26,మనంన్యూస్‌:**
జూలై 1న లంబాడా హక్కుల పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర నాయకులు తేజవత్ సైదులు నాయక్, భూక్య కోట్యానాయక్‌లు పిలుపునిచ్చారు. సోమవారం నియోజకవర్గ కేంద్రంలో జరిగిన ఎల్‌హెచ్‌పీఎస్ జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ.... గిరిజనుల రాజ్యాధికారమే లక్ష్యంగా పనిచేయాలని, 12శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు గిరిజనుల అభివృద్ధికి కేటాయించాలని, పోడుభూములు సాగుచేసుకుంటున్న రైతులకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికల్లో ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర వ్యాప్తంగా 25స్తానాలలో పోటీ చేస్తుందని ఎల్‌హెచ్‌పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలాజీనాయక్, సక్రునాయక్, రమేష్‌నాయక్, మంగీలా నాయక్, మోహన్‌నాయక్, ప్రసాద్‌నాయక్, గోపినాయక్, వెంకన్ననాయక్, వినోద్‌నాయక్‌లు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**హుజూర్‌నగర్,జూన్26,మనంన్యూస్‌:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్‌ను ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణరెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యను అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల చే అందిస్తున్నారని, బడి ఈడు పిల్లలందరిని ప్రభుత్వ బడిలో చేర్పించాలని, ప్రభుత్వం ఉచితంగా కల్పిస్తున్న పాఠ్యపుస్తకాలు, నోట్‌పుస్తకాలు, ఏకరూప దస్తులు, ఇంగ్లీష్‌మీడియం, రుచికరమైన మధ్యాహ్న భోజనం వంటి సదుపాయాలను సద్వినియోగం చేసుకొని బాగా చదువుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# పెన్షనర్ల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని తహసిల్దార్‌కు వినతి



**నడిగూడెం, జూన్26(మనం న్యూస్):** పెండింగ్‌లో ఉన్న విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని పెన్షనర్ల సంఘం మండల అధ్యక్షుడు ఎండి ఖలీల్ అహ్మద్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం మండల తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పెన్షన్ల సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని సమస్యలను తొందరగా పరిష్కరించి పెన్షనర్లకు న్యాయం చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌ను వినతిపత్రంలో కోరారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి డి. అంజయ్య, కోశాధికారి యండి. అబ్రహం, ఉపాధ్యక్షులు తూము వెంకటేశ్వర్‌రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి వేపూరి రాములు, జిల్లా కౌన్సలర్ యల్. బాలాజి, సీనియర్ సభ్యులు షెకే హబీబుద్దీన్, జీవి. శాస్త్రి, వీరయ్య, వెంకన్న, లింగం, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నీలయ్య మృతి బాధకరం: మాజీ ఎమ్మెల్యే యాదగిరి రావు



**చింతపల్లి జూన్ 26(మనం న్యూస్):** చింతపల్లి మండల కేంద్రానికి చెందిన సీపీఐ నాయకులు పుల్కరం నీలయ్యమృతి బాధకరమని మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరి రావు అన్నారు. సోమవారం స్వగృహంలో ఏర్పాటు చేసిన మృతదేహానికి సీపీఐ శ్రేణులు పూల మాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ మేరకు కుటుంబ సభ్యులనుపరామర్శించి ప్రగాఢ సంతాపం ప్రకటించారు. వారి కుటుంబానికి సీపీఐ ఎల్లప్పుడు అండగా ఉంటూ ఆర్థికపరంగా అదుకునేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి పోలే వెంకటయ్య, మండల సహాయక కార్యదర్శి ఆరేకంటి రాధకృష్ణ, మండల కమిటీ సభ్యులు వింజమూరి నరసింహ, గుండ్లపల్లి ఇద్దిరాములు, మొక్తాల పుల్లయ్య, విద్యార్థి సంఘం నాయకుడు వట్టికోట శ్రీకాంత్, వెంకటేష్, ఇద్దమ్మ, పాల్గొన్నారు.

# ఏసీ సిలిండర్ బ్లాస్ట్ లో ఇద్దరు వ్యక్తులు మృతి



**నల్లగొండ, జూన్ 26(మనం ప్రతినిధి) :** ఏసీ సిలిండర్ బ్లాస్ట్ లో ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన సంఘటన నల్లగొండ పట్టణంలో బర్కత్పురా కాలనీలో సోమవారం చోటుచేసుకుంది. వన్ టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలో అన్సారీ కాలనీ కి చెందిన ఎస్ కె. కలీం( 44)వృత్తి. ఫ్రూట్ మర్చంట్, రెహ్మాన్ బాగ్ కాలనీ కి చెందిన ఎండి. సాజిద్ సజ్జు (41) వృత్తి. ఆటో డ్రైవర్. నివాసం. రెహ్మాన్ బాగ్ లు షేక్ సాజిత్ అనే అతను గత పది సంవత్సరాలుగా పండ్ల వ్యాపారం బర్కత్ పుర నందు నిర్వహిస్తున్నాడని తెలిపారు, ప్రతి 15 రోజులకు ఒకసారి ఏసీ సిలిండర్న గ్యాస్ అయిపోయిన వెంటనే మారుస్తాడని అందులో బాగంగా మార్చే క్రమంలో , గ్యాస్ సిలిండర్ బ్లాస్ట్ కావడంతో ఆ ఇద్దరు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. చనిపోయిన వ్యక్తి కలీం యొక్క భార్య ఫిర్యాదు పై కేసు నమోదు చేసుకొని మృతి దేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు.

# పేదలకు ఇండ్లు ,ఇండ్ల స్థలాలు పంపిణీ చేయాలి..

ఇండ్ల నిర్మాణానికి కేంద్రం 10 లక్షలు,రాష్ట్రం 5లక్షలు ఇవ్వాలి... తహశీల్దార్ కార్యాలయం ముందు ప్రజా సంఘాల ధర్నా...

**వలిగొండ, జూన్ 26 (మనం న్యూస్):** ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేని పేదలందరికి ఇండ్లు, ఇండ్ల స్థలాలు మంజూరి చేయాలని రేషన్ కార్డులు లేని వారికి రేషన్ కార్డుల మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో స్థానిక వలిగొండ తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందడి సత్తిరెడ్డి లు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఇండ్లు ఇళ్ల స్థలాలు లేని పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని, ప్రతి కుటుంబానికి 125 గజాల స్థలాన్ని ఇవ్వాలని, అదే విధంగా కేంద్ర ప్రభుత్వం10 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇండ్ల నిర్మాణం చేసుకున్న వారికి పట్టా సర్టిఫికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు గడుస్తున్న నేటికీ రేషన్ కార్డులు ఇవ్వకపోవడంతో అనేకమంది లబ్ధిదారులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ప్రభుత్వం నూతన రేషన్ కార్డుల దరఖాస్తులకు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ స్థలాల్లో కబ్జాలో ఉన్న పేదలపై లబ్ధిదారులపై ప్రభుత్వం నిర్బంధాన్ని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మండల కేంద్రంతో పాటు మేజర్ గ్రామపంచాయతీలలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం చేసి ఇండ్లు లేని పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కలుకూరి రామచందర్, రైతు సంఘం జిల్లా నాయకులు చీర్ల శ్రీశైలం రెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాధారపు మల్లేశం, గీత కార్మిక సంఘం జిల్లా నాయకులు గాజుల ఆంజనేయులు, చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు గర్దాసు నరసింహ, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి ధ్యాన బోయిన యాదగిరి, జిఎంపిఎస్ నాయకులు భీమనబోయిన జంగయ్య, వివిధ సంఘాల నాయకులు పలుసం లింగం కందగట్ల సాయి రెడ్డి, బందారపు ధనంజయ, రేపాక ముత్యాలు, ఆరూరి నరసింహ, కందుల శ్రీనివాస్, పోలేపాక జీడయ్య, గుమ్మడి యాదిరెడ్డి, ఉండాటి పాపయ్య, మొగిలిపాక జంగయ్య తదితరులు పాల్గొన్నారు.




# తహశీల్దార్‌కు రిటైర్ట్ ఉద్యోగులు వినతి

**వలిగొండ, జూన్ 26 (మనం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం (టీఎస్జీఆర్ఈఏ)పక్షాన రాష్ట్రం లో ఉన్న 2,86,000 మంది పెన్షనర్లకు సంబంధించినటువంటి సమస్యలు వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కు మండల రెవెన్యూ అధికారి ద్వారా వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షులు కళ్లెం లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి మారోజు విష్ణుమూర్తి, కోశాధికారి చిలుముల మల్లారెడ్డి, ఉపాధ్యక్షులు పైళ్ళ మోహన్ రెడ్డి, నారగోని రాములు, ఆర్గనైజింగ్ కార్యదర్శి బందారపు లింగస్వామి గౌడ్, ప్రచార కార్యదర్శి మారోజు పోషణచారి, సభ్యులు కుంభం లక్ష్మీ నరసింహ రెడ్డి, తొర్పునూరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు 1వ పి ఆర్ సి సిఫారసు లకు అనుగుణంగా పెన్షనర్ల మూల వేతనము నుండి 1%మినహాయించి పూర్తి స్థాయిలో ఈ హెచ్ ఎస్ అమలు పరుచాలని, పెన్షనర్ల నుండి కమ్యుటేషన్ ద్వారా పొందిన మొత్తమును 15 సంవత్సరాల వరకు (180 వాయిదా లో) కాకుండా ప్రస్తుత వడ్డీ రేట్లు, ద్రవ్యోల్బణం, జీవన వ్యయం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని రీకవరి కాలాన్ని 12 సంవత్సరాలకు తగ్గించాలని, పెండింగ్ లో ఉన్న రెండు డి.ఆర్.లు చెల్లించాలని, ఇ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని, ప్రతి నెల మొదటి తేది న పెన్షన్లు చెల్లించాలని, 398 రూపాయల క్రింద నియామకాలు జరిగిన స్పెషల్ ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, 85% పెన్షనర్లు ఉన్న సంఘానికి ప్రభుత్వ గుర్తింపు ఇవ్వాలని, జీవన వ్యయం విపరీతంగా పెరిగినందు వలన పెన్షనర్ల కు కనిష్ట పెన్షన్ రూ. 30000 నిర్ణయించాలని సమస్యలు వినతి పత్రంలో వివరించడం జరిగింది.



# పాలసంఘం ఎన్నికలు నిర్వహించడం లేదని ధర్నా నిర్వహించిన డైరెక్టర్ లు, రైతులు

**చిట్యాల , జూన్ 26(మనం న్యూస్):** నల్లగొండ-రంగా రెడ్డి పాల ఉత్పత్తి దారుల పరస్పర సహాయక సహకార సంఘం, వెలిమినేడు వద్ద పెద్ద ఎత్తున 7 గురు డైరెక్టర్ లు, పాడి రైతులు, రైతులు పాలసంఘం లో ప్రతి సంవత్సరం జూన్ లో బైలా ప్రకారం నిర్వహించాల్సిన కొత్త డైరెక్టర్ల, నూతన చైర్మన్ ఎన్నికలు నిర్వహించడం లేదని ప్రస్తుత చైర్మన్ అనుసరిస్తున్న నిర్లక్ష్య మొండి వైకరి నశించాలని నిరసిస్తూ ఆందోళన నిర్వహించి ప్లకార్డ్ లతో సంఘం ఎదుట ధర్నానిర్వహించారు . పాల సంఘం కార్యదర్శికి సజావుగా బైలా ప్రకారం ప్రజాస్వామ్య యుతంగా ఎన్నికలు జరుపాలని వినతి పత్రం అందజేసారు.సంఘం కార్యాలయం లో ఉండాల్సిన రికార్డులను దౌర్జన్యంగా తీసుక పోయిన వారి పైన పోలీస్ స్టేషన్ లో కేసు పెట్టాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్, మాజీ డైరెక్టర్ దేశబోయిన మల్లమ్మ పాలసంఘం మాజీ చైర్మన్ కర్నాటి మల్లా రెడ్డి, డైరెక్టర్లు మారగోని యాదయ్య, దేవిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మేడగొని అంజయ్య, ఏర్పుల నర్సింహా, మద్దెపురం లింగస్వామి, ఏనుగు చంద్రకళ లు, రైతులు చీమల శ్రీనివాస్, ఉంగరాల పటేల్, ఆరూరి శౌభయ్య, నేలికంటి నర్సింహా,శిరిగొని లింగయ్య,మిర్యాల సత్తయ్య, దేశబోయిన మల్లేష్,గోలి యాదయ్య, ఏళ్లమ్మ కిష్టయ్య,ఆవుల బిచ్చమయ్య, అంజిరెడ్డి,దేశబోయిన సత్తయ్య,తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదం లో మహిళ మృతి

**చిట్యాల, జూన్ 26(మనం న్యూస్):** నార్కట్ పల్లి మండలం ఎల్లారెడ్డి గూడెం గ్రామము లో మహిళ రోడ్ దాటుతుండగా నల్గొండ నుండి వస్తున్న లారీ గురుకుల పాఠశాల సమీపంలో కి రాగానే రోడ్డు దాటుతున్న మహిళ ను ఢీ కొట్టగా ఆమె అక్కడికక్కడే మృతి చెందగా తనతో పాటు ఒక సంవత్సరం వయసు గల పాలు త్రాగే పసి పాప కు చిన్న గాయాలు అయాయి.పాపను ప్రభుత్వాసుపత్రి కి చికిత్స కోసం తరలించారు.



## ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి



**వలిగొండ, జూన్ 26 (మనం న్యూస్):** వలిగొండ మండల పరిధిలోని చిత్తాపురం గ్రామంలో ఇటీవలి కాలంలో కందుల పెద్ద బిక్షం రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి 15,000 రూపాయలు వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏనుగు అంజిరెడ్డి, టీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఏనుగు మల్లారెడ్డి , మాజీ ఎంపిటిసి నల్లబోలు నర్సింహ, ఏనుగు రాంరెడ్డి, తుమ్మల ధర్మారెడ్డి, , కొంతం శ్రీనివాస్ , ఆంజనేయులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## భువనగిరికి రాత్రి 8 గంటల తర్వాత

### ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలి



**భువనగిరి, జూన్ 26 (మనం న్యూస్):** హైదరాబాదు నుండి భువనగిరికి రాత్రి 8 గంటల తర్వాత ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని డాక్టర్ విశ్వనాథ్ రవీందర్ (ఐపీఎస్ మరియు ఐ జి పి రిటైర్డ్ ఆపరేటింగ్ ఆఫీసర్ తెలంగాణ ఆర్టీసీ)ను సోమవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆదేశానుసారం బస్సు భవన్లో కలవడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కిరణ్ కుమార్, మరియు బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, నాకోటి సంతోష్ లు కలిసి భువనగిరికి హైదరాబాద్ నుండి రాత్రి 8 గంటల తర్వాత ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని, జనగాం, వరంగల్ వెళ్లే బస్సులను భువనగిరి పట్టణ బస్టాండ్ నుండి వెళ్ళవలసిందిగా విజ్ఞప్తి చేశారు. వెంటనే అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తాము అని డాక్టర్ విశ్వనాథ్ రవీందర్ హామీ ఇవ్వడం జరిగింది.

## మూడు లక్షలు సరిపోవు..ఐదు లక్షలు పెంచాలి



**మాడుగులపల్లి, జూన్ 26 ( మనం న్యూస్ ) :** స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ కి ఇంటి స్థలాలు మరియు ఇంటి నిర్మాణానికి మూడు లక్షల రూపాయలు పెంపొందించాలి అని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రొండి శ్రీనివాస్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించినటువంటి ఇంటి నిర్మాణానికి మూడు లక్షల రూపాయలు ఏమాత్రం సరిపోవు, కనీసం సుతారి మేస్త్రీలకు , కూలి వారికి మరియు మెటీరియల్ కూడా సరిపోని పరిస్థితి కాబట్టి ఐదు లక్షల రూపాయలు ఇంటి నిర్మాణానికి పెంచాలి. అదేవిధంగా మండల వ్యాప్తంగా 28 గ్రామపంచాయతీలలో నిరుపేదలైనటువంటి ప్రజలు చాలామంది ఉన్నారు. వీరిలో ఎక్కువగా ఎస్సీ ఎస్టీ, బీసీలు ఉన్నారు, ప్రతి ఒక్కరిని ఆదుకోవాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకుడు దేవి రెడ్డి అశోక్ రెడ్డి , భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ పార్టీ మండల కమిటీ సభ్యులు గడగోజు వెంకటాచారి , పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాకు గురవుతున్న ప్రభుత్వాసుపత్రి ప్రవేశ ద్వారా స్థలం

**నాగార్జునసాగర్, జూన్ 26(మనం న్యూస్):** నందికొండ మున్సిపాలిటీలో కోట్ల రూపాయల వ్యయంతో కార్పొరేట్ ఆసుపత్రి తరహాలో నిర్మించిన కమలా నెహ్రూ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి రెండవ ప్రవేశద్వారం వద్ద ఆక్రమణ దారులు అక్రమ కట్టడాలు చేపట్టారు. అత్యవసర పరిస్థితులలో ఆసుపత్రికి వెళ్లాలంటే ఈ మార్గం ద్వారానే వెళ్ళవలసి ఉంటుంది. ప్రధాన మార్గం ఉన్నప్పటికీ అది చుట్టూ తిరిగి వెళ్ళవలసి వస్తుందని అంతేకాకుండా అది బస్టాండుకు వెళ్లే మార్గం కావటంతో భారీ వాహనాలు, అతి భారీ వాహనాలు తిరిగే మార్గం కావటం వలన ఆ మార్గంలో అనేకసార్లు ప్రమాదాలు జరిగినవని ఈ ద్వారంగుండా వెళితే దాదాపు రెండు కిలోమీటర్లు కలిసి వస్తుందని తద్వారా రోగిని త్వరగా ఆసుపత్రికి తీసుకువెళ్ళటం వలన సమయం వృధా కాకుండా ఉంటుందని క్రాంతి యువజన సేవా సంఘం సెక్రటరీ సుబ్బారావు తెలిపారు రెండవ ప్రవేశ ద్వారం ఇరుకుగా ఉండటంతో రోగులను తీసుకువెళ్లడం చాలా ఇబ్బందికరంగా ఉంటుందని ఈ ద్వారం గుండా కేవలం కాలినడకన వెళ్ళవలసి వస్తుందని కనీసం ద్విచక్ర వాహనం వెళ్లడానికి కూడా మార్గం లేదనితెలిపారు. ఆక్రమణదారులు అక్రమ నిర్మాణాల గురించి స్థానిక వైద్య విధాన పరిషత్అధికారులు మున్సిపాలిటీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన గాని ప్రయోజనం లేదని తెలిపారు. వెంటనే అక్రమ నిర్మాణాలను తొలగించి అక్కడ పెద్ద గేటును ఏర్పాటు చేస్తే రోగులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా త్వరితగతిన ఆసుపత్రికి తీసుకు వెళ్ళవచ్చని తద్వారా రోగిని ప్రమాదం నుంచి త్వరగా కాపాడటం జరుగుతుందని క్రాంతి యువజన సేవా సంఘం సభ్యులు తెలుపుతున్నారు



## పెట్రోల్ బాటిల్ తో రైతు ఆందోళన

**చండూరు, జూన్ 26( మనం న్యూస్ ) :** స్థానిక రైతు సేవాకార సంఘం వద్ద బాటిల్ తో ఓ రైతు ఆందోళన చేసిన సంఘటన సోమవారం మండలంలో కలకలం రేపింది. మున్సిపల్ పరిధిలోని అంగర పేటకు చెందిన కదారి ఆంజనేయులు అనే రైతు తను కౌలు తీసుకొని పండించిన వరి ధాన్యం 234 బస్తాలు ఇడికోజు నాగరాజు అనే వ్యక్తి పేరు మీద ధాన్యాన్ని అమ్ముకున్నాడు.ధాన్యం కొనుగోలు చేసినట్లు అధికారులు ఇలాంటి రసీదు ఇవ్వలేదు.ధాన్యం క్వింటాలు 10 కేజీల ధాన్యం కట్ చేశారని అన్నారు. తాను అమ్ముకున్న ధాన్యం కు బిల్లులు ఇవ్వకుండా మొత్తం బిల్లుపై రూ. ఇరవై వేలు కోత విధించారని రైతు ఆందోళన వ్యక్తం చేశారు. 208 బస్తాలకు ట్రాక్ షీట్ ఇచ్చారని మిగతా బస్తాలకు బిల్లులు ఇవ్వలేదని చెప్పారు. మిగతా బస్తాల బిల్లులు అడిగితే అధికారులు నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని అన్నారు. అధికారులు న్యాయం చేస్తారని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించాడు.



# కల్వర్టు నిర్మాణం త్వరలోనే చేపడతాం : ఎంపిడివో ఆర్ భాస్కర్

**మునుగోడు, జూన్ 26 (మనం న్యూస్ ) :** మండల పరిధిలోని చీకటిమామిడి గ్రామ పంచాయతీ లోట్ల వాగులోని నీటి ప్రవాహం దాటుకొని రైతులు తమ వ్యవసాయ పొలాల్లోకి వెళ్లాలంటే ఇబ్బందిగా ఉందని వాగు లో కల్వర్టు నిర్మాణం చేపట్టాలని ఎంపీడీవో ఆర్ భాస్కర్ కు రైతులు అర్జీ పెట్టారు. సోమవారం ఆయన గ్రామాన్ని సందర్శించి రైతుల అర్జీ మేరకు లొట్ల వాగును పరిశీలించారు.అవకాశం ఉంటే తప్పనిసరిగా ఉపాధి హామీ పథకం ద్వారా కల్వర్టు నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. ఉపాధి హామీ పనులలో త్వరలోనే వర్కఐడి చేపట్టాలని ఫిల్ అసిస్టెంట్ ను ఆదేశించారు.ఆయన వెంట ఎంపీఓ సుమలత రెడ్డి,ఫీల్ అసిస్టెంట్ లక్ష్మయ్య,ఉప సర్పంచ్ ఎరుకోండ శ్రీను, వార్డు సభ్యులు జీడిమడ్ల నర్సింహా, జీడిమడ్ల అనిత, గ్రామస్తులు పగ్గిళ్ళ చంద్రయ్య,మేడి కరుణాకర్,చింతల లోకేష్ తదితరులు ఉన్నారు.



# రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలంటూ తహశీల్దార్‌కు వినతి

**గుండాల, జూన్ 26(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యవర్గం పిలుపుమేరకు రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం రోజున మండల కేంద్రంలో తాసిల్దార్ జ్యోతి కి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్యాష్లెస్ ట్రీట్మెంట్ కి ఈ హెచ్ ఎస్ ని అమలు పరుచుట గురించి బకాయి ఉన్న కరువు భత్యం మంజూరు చేయాలని నూతన పిఆర్సి ఏర్పాటు చేయుట కమ్యూటేషన్ 15 సంవత్సరాల నుండి 12 సంవత్సరాలకు కుదించుట రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగులు తాటిశెట్టి ప్రభాకర్ నాన్నే సిద్దారెడ్డి భువనగిరి మల్లేశం పంగా సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు



## ప్రభుత్వ భూములను పేదలకు పంచాలి

**గుండాల, జూన్ 26(మనం న్యూస్):** గుండాల మండల శివారులోని సర్వేనెంబర్ 168 లో గల 28 ఎకరాల సాగుకు అనువైన ప్రభుత్వ భూమిని అర్హులైన పేదలకు పంచాలని సిపిఎం మండల కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని కోరారు సోమవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి మాట్లాడుతూ పేదలకు భూము లు పంచడానికి మనసు రాని రాష్ట్ర ప్రభుత్వం భూస్వాములు రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమ కబ్జాదారులు క్రయ విక్రయాలకు పాల్పడుతున్నట్లు ఆరోపించారు దీనిపై ప్రభుత్వం స్పందించి సాగుకు పనికి వచ్చే ప్రభుత్వ భూములను భూమిలేని అర్హులైన నిరుపేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎల్లయ్య సత్తయ్య యాదగిరి రామ్ రెడ్డి భీష్మాచారి రాజు శోభ సైదమ్మ సుగుణ శంకరమ్మ మంజుల చైతన్య ఈశ్వరమ్మ పాల్గొన్నారు




## ఆలయంలో మహా అన్నదానం

**మోత్కూర్, జూన్ 26(మనం న్యూస్) :** మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో సోమవారం అన్నదాన కార్యక్రమంలో భాగంగా గుర్రం కవిత లక్ష్మీనరసింహ రెడ్డి కుమారుడు గుర్రం చైతన్య కుమార్ రెడ్డి జన్మదిన సందర్భంగా గుర్రం జయ స్వాతి గుర్రం కవిత లక్ష్మీనరసింహ రెడ్డి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అన్నదాన కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు అనంతరం గుర్రం కవిత లక్ష్మీనరసింహారెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో భక్తులు ఆలయ కమిటీ పాల్గొన్నారు.

## అక్రిడేషన్ ఉన్నవారికి జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీలో సభ్యత్వం



**కోదాడ ,జూన్ 26 మనం న్యూస్:** జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీలలో యూనియన్లకు, రాజకీయాలకు సంబంధం లేకుండా అక్రిడేషన్ కలిగి ఉన్న ప్రతి విలేకరి జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీలో సభ్యత్వం తీసుకోవచ్చని జర్నలిస్ట్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ అన్నారు.సోమవారం కోదాడ పట్టణ మార్కెట్ గెస్ట్ హౌస్ కార్యాలయంలో కోదాడ నిర్వహించిన జర్నలిస్టుల కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాడిన తర్వాత మొట్ట మొదటిగా రాష్ట్రంలో ఏర్పాడిన నూతన హౌసింగ్ సొసైటీ కోదాడ జర్నలిస్టులదే అని చెప్పారు.సొసైటీ లో పార్టీలకు,యూనియన్లకు అతీతంగా అక్రిడేషన్ కలిగి ఉన్న వర్కింగ్ జరలిస్టులుగా పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకోవచ్చని తెలిపారు. జర్నలిస్టుల కుటుంబాల సంక్షేమం శ్రేయస్సు కోసం సొసైటీ ఏర్పాటు చేసామన్నారు.ఈ సమావేశంలో ఉపాధ్యక్షుడు పడిశాల రఘు,కార్యదర్శి శ్రీనివాస రావు,సీనియర్ జర్నలిస్టు హరికిషన్ రావు,డైరెక్టర్లు పల్లా రామకృష్ణ, మల్లికార్జున్,పూర్ణచందర్,కుడుముల సైదులు,షేక్ నజీర్,లక్ష్మణ్,రమేష్ ,శ్రీకాంత్,లక్ష్మీనారాయణ, గోపాలకృష్ణ, వెంకన్న,లింగయ్య,శ్రీహరి పాల్గొన్నార

## ఆపదలో ఉన్న మిత్రునికి ఆర్థిక సహాయం అందజేత



**ఆత్మకూరు (ఎం), జూన్ 26 (మనం న్యూస్):** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో (2002-2003) సంవత్సరం లో 10వతరగతి చదువుకున్న మిత్రుడు బత్తిని మల్లేష్ చాలా రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతున్నాడని తెలుసుకున్న తనతో పాటు 10వతరగతి చదువుకున్న మిత్రులు వైద్య సహాయం కొరకు రూపాయలు 50,000 వేలు ఆర్థిక సహాయంగా సోమవారం అందచేయడం జరిగింది. తమ తోటి మిత్రుడు పూర్తిగా కోలుకొని ఆయువు ఆరోగ్యాలతో గతంలో మాదిరిగా తమతో కలిసి తిరగాలని ఆకాంక్షిస్తూ మల్లేష్ కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మిత్రులు తవిటి హరిబాబు, గట్టు శేఖర్,పోతగాని శ్రీను, శామల మల్లేష్, ఇంద్రపల్లి మహేష్, జోగు నరేష్,మల్లం సతీష్, పరకాల సతీష్, ఎండి షానుర్, కసరబోయిన మల్లేష్, రాచమల్ల రవి కుమార్, కొంగరి పరుష రాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**– అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి**



**భువనగిరి, జూన్ 26 (మనం న్యూస్):**

ప్రజావాణి ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు దీపక్ తివారి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం నాడు కలెక్టరేటు సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ డి.శ్రీనివాసరెడ్డితో కలిసి ప్రజల నుండి 85 ఫిర్యాదులను స్వీకరించారు. వాటిలో 59 రెవిన్యూ శాఖ, మున్సిపల్ శాఖ 3, జిల్లా గ్రామీణాభివృద్ధి 3, జిల్లా అటవీ శాఖ 3, విద్యాశాఖ 5, నీటిపారుదల శాఖ 2, జిల్లా పంచాయితీ 5, సర్వే ల్యాండ్ 2, ఐసిడిఎస్, యువజన శాఖ, ఎస్.సి. కార్పోరేషన్ శాఖలు ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. ఈ కార్యక్రమంలో కలెక్టరేటు పరిపాలన అధికారి నాగలక్ష్మి, కలెక్టరేటు సూపరింటెండెంట్ రామ్మూర్తి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.